నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

చిత్ర

శుక్రవారం మే 30 2025

suryachitramagazine@gmail.com




# వీర శివాలు

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 30 2025




# 'వీర' శివాలు

నలుగురిలో నేను లేనంటే లేను
థియోటర్ల బంద్?పై చెలరేగిన వివాదం
శివాలెత్తిన పవన్? కళ్యాణ్?
ఆ వెంటనే వెనక్కి తగ్గిన అగ్ర నిర్మాతలు
నలుగురిలో తాను లేనన్న అరవింద్?
ఆ వెంటనే నేనూ లేనన్న దిల్? రాజు
తెర వెనక మారిన చిత్రం
నట కిరీటాలు అంటూ పోస్ట్? పెట్టిన
బండ్ల గణేష్?

**అంతా తామేనంటూ నడిపిస్తున్న సినీ ఇండస్ట్రీలో పెద్దల్లో ఒక్కసారిగా భయం మొదలైంది. థియోటర్లను మూత వేస్తాం అంటూ ఎవరికో పంపిన హెచ్చరికల బాణం తిరిగి వెనక్కి వచ్చి గుచ్చుకుంది. ఏపీ డిప్యూటీ సీఎం, సినీ ఇండస్ట్రీకి పెద్ద దిక్కుగా భావిస్తున్న పవన్? కళ్యాణ్? సినిమా విడుదలకు ముందు చేసిన సినీ రాజకీయం ఇప్పుడు దుమారం రేపింది.**







ఇండస్ట్రీని ఏలుతున్నామని ఇప్పటిదాకా ఆకాశంలో విహరిస్తున్న ఆ నలుగురికి పట్టపగలే చుక్కలు కనిపించేలా మారింది. దీంతో అగ్ర నిర్మాతలం.. అంతా మేమే అంటూ నిన్నటిదాకా కాలర్? ఎగరవేసిన వాళ్లు తిరిగి కిందకు దిగారు. అబ్బే.. ఆ నలుగురిలో నేను లేనంటే లేను.. నేను కాదంటూ కాదు.. అని ఓవైపు.. పవన్? కళ్యాణ్? సినిమానే అడ్డుకుంటామా.. మాకు అంత ధైర్యమే లేదంటూ మరొకరు.. ఇలా తప్పించుకునే సాకులు వెతుకుతున్నారు. ఇవన్నీ హరిహర వీరమల్లు సినిమా కోసం వేసిన ఎత్తుగడలు.. ఏదో చేద్దామని పన్నిన పన్నాగాలు ఫలించకపోవడంతో తమను తాము రక్షించుకునే పనుల్లో పడ్డారు. ఇక, వీటిమీద విమర్శలు కూడా వస్తూనే ఉన్నాయి. కొందరు సినిమా వాళ్లు తామేదో గొప్ప అనే అహంభావంతో మాట్లాడుతున్నారంటూ ఏపీ మంత్రి కందుల దుర్గేష్? బహిరంగంగానే హెచ్చరికలు జారీ చేస్తే.. తాజాగా దిల్? రాజు చేసిన కామెంట్స్?పై అటు పవన్? వీర విధేయుడుగా చెప్పుకునే బండ్ల గణేష్? ఓ సెటైరికల్? ట్వీట్? చేశాడు. దిల్? రాజు ప్రెస్?మీట్? తర్వాత.. అబ్బా.. కమల్?హసన్ అంటూ దిల్? రాజును ఉద్దేశించి పోస్ట్? చేసినట్లుగా ట్వీట్? చేయడంతో.. సినీ ఇండస్ట్రీ పరిస్థితి ఇప్పుడు రోడ్డుకెక్కింది.

## ఏం చెప్తున్నారు.?

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో థియేటర్ల కొరత నడుస్తుంది.. సినిమాలను నిర్మిస్తున్న నిర్మాతలకు, థియేటర్ల యజమానులకు మధ్య గత కొద్ది రోజులుగా చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. వీళ్ళ మధ్య పర్సంటేజ్ గురించి ఇప్పటికే సార్లు చర్చలు నడిచాయి. కానీ ఇప్పటికీ ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదు. తాజాగా ఈ విషయంపై ఫిలిం ఛాంబర్ లోని పెద్దలు ఎవరికి వారే చర్చలు కొనసాగించుకుంటున్నారు. అయితే, గతంలో జూన్? 1 నుంచి థియోటర్లు మూసివేస్తామని ఎగ్జిబిటర్ల తరపున దిల్? రాజు సహా పలువురు ప్రకటించడంతో.. వివాదానికి ఆజ్యం పోసింది. అది కూడా పవన్? కళ్యాణ్? సినిమా విడుదలకు ముందు ఈ ప్రకటన చేయడంతో.. అగ్గి పుట్టింది. దీంతో పవన్ కళ్యాణ్ కూడా ప్రెస్?మీట్? హెచ్చరికలు జారీ చేశారు. ఫలితంగా నిర్మాత అల్లు అరవింద్ కూడా మీడియా ముందుకు వచ్చి.. అబ్బే.. ఈ వివాదంలో ఉన్న నలుగురిలోనేను లేనూ అంటూ వివరణ ఇచ్చుకున్నారు. తాజాగా సోమవారం.. దిల్ రాజు మీడియా ముందుకొచ్చారు. సినీ ఇండస్ట్రీలో కలిసిమెలిసి ఉండే వాళ్ళు ఎక్కువగా ఉన్నారని, కానీ ఈమధ్య ఎవరి దారి వారిదే ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు చేస్తున్నారే తప్ప ఒక పద్ధతి ప్రకారం చేయట్లేదంటూ ఆయన సీరియస్ అయ్యారు.. 250 థియేటర్లు ఓనర్స్, వాళ్లకు సంబంధించిన వాళ్లు మాత్రమే నడుపుతున్నారని, 'ఆ నలుగురు' అంటూ మీడియా ఇష్టమొచ్చినట్లు రాస్తోందని, అందుకే ఈ విషయమై క్లారిటీ ఇవ్వాలని ఈ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

## 'ఆ నలుగురు'.. ఎవరు వాళ్లు.. అసలేం చేస్తున్నారు..?

తెలుగు రాష్ట్రాలలో పవన్ కళ్యాణ్ కోసం సినీ ఇండస్ట్రీకి చెందిన ఆ నలుగురు పెద్ద ప్లానే వేసినట్లు చర్చ మొదలైంది. థియోటర్ల బంద్? ఇష్యూలో 'ఆ నలుగురు' అనే మాట ఎక్కువ వినబడుతోంది. అసలు, 'ఆ నలుగురు' ఎవరు? 'ఆ నలుగురు' ఎవరు? ఇప్పుడీ ప్రశ్న ఎంతో మందిలో ఉంది. ఎగ్జిబిటర్స్ వర్సెస్ నిర్మాతలు అన్నట్టు మొదలైన ఈ సమస్య... 'పవన్ కళ్యాణ్ వర్సెస్ ఆ నలుగురు' కింద మారింది. పవర్ స్టార్ హీరోగా నటించిన 'హరిహర వీరమల్లు' విడుదలకు ముందు సినిమా హాళ్లకు తాళం వేస్తారా? ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి అయ్యాక చిత్రసీమ సమస్యల పరిష్కారం కోసం నిర్మాతలు అందరినీ పవన్ ముందుకొస్తే .. ఆయన సినిమా విడుదలకు అడ్డంకులు సృష్టిస్తున్నారని టాలీవుడ్ ఇన్‌సైడ్ వర్గాల్లో కొందరు అభిప్రాయపడుతున్నారు.

## ఎవరు ఆ నలుగురు? అగ్ర నిర్మాతలేనా!?

తెలుగు సినిమా ఇండస్ట్రీలో ప్రొడ్యూస్ చేయడం నుంచి ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ వరకు అన్ని రంగాల్లో ఉన్న నిర్మాతలు కొందరు ఉన్నారు. అయితే... సురేష్ బాబు, అల్లు అరవింద్, దిల్ రాజు, ఏషియన్ సునీల్ – ఈ నలుగురు మిగతా నిర్మాతలకు చాలా అందనంత ఎత్తులో ఉన్నారు. సురేష్ బాబు చేతిలో రామానాయుడు స్టూడియో ఉంది. ఫిల్మ్ షూటింగ్స్ అండ్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ అందులో చేసుకోవచ్చు. 'మిస్ ఇండియా' సినిమాలో కీర్తి సురేష్ రెస్టారెంట్ పెడతారు కదా... అమెరికాలో! ఆ సెట్ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో వేశారు. 'టాక్సీవాలా'లో విజయ్ దేవరకొండ గ్యారేజ్ సెట్ కూడా సేమ్ ప్లేస్‌లో వేశారు. ఎన్నో సినిమాల్లో బస్ స్టాప్ సీన్స్ రామానాయుడులో తీశారు. అక్కడ ప్రివ్యూ థియేటర్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకోవడానికి అవసరమైన సరంజామా ఉంది. సురేష్ బాబు దగ్గర డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థతో పాటు లీజుకు తీసుకున్న థియేటర్లు ఉన్నాయి. ఏషియన్ సునీల్ విషయానికి వస్తే... మహేష్ బాబు (ఏఎంబీ), అల్లు అర్జున్ (ఏఏఏ) వంటి స్టార్ హీరోల భాగస్వామ్యంతో మల్టీప్లెక్స్‌లు స్టార్ట్ చేశారు. రవితేజతో వనస్థలిపురంలో ఒక మల్టీప్లెక్స్ కడుతున్నారు. మరికొంత మంది హీరోలతో అటువంటి వెంచర్స్ (మల్టీప్లెక్స్)లు ప్లాన్ చేశారు. ఎగ్జిబిషన్ సెక్టార్‌లో ఏషియన్‌కు బలమైన వ్యవస్థ ఉంది. గతంలో తెర వెనుక ఉన్న ఏషియన్ సునీల్, కొన్ని సంవత్సరాలుగా నిర్మాణంలోనూ అడుగు పెట్టారు. నాగచైతన్యతో 'లవ్ స్టోరీ', నాగార్జునతో 'ది ఘోస్ట్' తీశారు. ఇప్పుడు ధనుష్ – నాగార్జునల 'కుబేర' తీస్తున్నారు.

3వ పేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మే 30 2025


**మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, అగ్ర నిర్మాత 'దిల్' రాజు గురించి చెప్పాల్సిన అవసరం లేదు... భారీ బడ్జెట్ ఫిలిమ్స్ నుంచి కాన్సెప్ట్ కంటెంట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ వరకు అన్నీ చేస్తున్నారు. ఇద్దరికీ డిస్ట్రిబ్యూషన్‌లో బలమైన నెట్‌వర్క్ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బోలెడు థియేటర్లు వాళ్ళ చేతుల్లో ఉన్నాయి.**

## పవన్? వార్నింగ్?

ఈ సందర్భంగా తెలుగు చిత్రసీమ తనకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సెటైర్? వేశారు. తమ ప్రభుత్వం వచ్చి ఏడాదైనా సినిమా సంఘాల ప్రతినిధులు సీఎంను కలిశారా అని పవన్ ప్రశ్నించారు. సినీపెద్దలు, అగ్రనటులను గత ప్రభుత్వం ఎలా చూసిందో మర్చిపోయారా అని పవన్ గుర్తుచేశారు. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఎలా ఛీత్కరించిందో మరచిపోయినట్లున్నారని అన్నారు. ఇకపై వ్యక్తిగత చర్చలు ఉండవన్న పవన్.. సినిమా సంఘాల ప్రతినిధులే రావాల న్నారు. తమ ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినీరంగం అభివృద్ధినే చూస్తుందని తెలిపారు. పరిశ్రమ పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుంటే కనీసం కృతజ్ఞత చూపడం లేదంటూ ఫైరయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పర్యటక రంగానికి పరిశ్రమ హోదా ఇస్తూ పాలసీని ప్రకటించింది. అదే విధంగా సినిమా రంగం అభివృద్ధి కోసం ప్రత్యేక పాలసీ తీసుకువస్తామని పవన్ వెల్లడించారు. దీనిపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. అనంతరం కాంప్రహెన్సివ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ పాలసీని ప్రకటిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని, ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తున్నామని, తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదన్నారు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదని, కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదన్నారు.

### ఆ నలుగురికీ.. నాకు ఎలాంటి సంబంధం లేదు : అల్లు అరవింద్

ఇక, పవన్? ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. నిర్మాతలు దిగి వస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ హైదరాబాద్?లో ఆదివారం ఆయన ప్రెస్?మీట్ నిర్వహించారు. సినిమాలు తీయడమే తన వృత్తి అని, గత రెండు రోజులుగా 'ఆ నలుగురు' అంటూ వస్తున్న వార్తలపై అరవింద్ స్పందించారు. ఆ నలుగురిలో తాను లేనని ఆయన స్పష్టం చేశారు. 'ఆ నలుగురు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ నలుగురు వ్యాపారం నుంచి ఎప్పుడో బయటకు వచ్చాను. ఆ నలుగురిలో నన్ను కలపవద్దు. ఆ నలుగురు కాస్తా ఇప్పుడు 10 మంది అయ్యారు. సినిమాలు తీయడమే నా వృత్తి. గత 50 ఏళ్లుగా సినిమాలు తీసే వృత్తిలోనే ఉన్నాను. తెలంగాణలో ప్రస్తుతం నాకు ఒక్క థియేటర్ కూడా లీజ్‌లో లేదు. అటు ఏపీలో కూడా ఒక్కొక్కటిగా వదులుకుంటున్నాం. ప్రస్తుతం మాకు 15 థియేటర్లు మాత్రమే ఉన్నాయి. అవి కూడా లీజు ముగిశాక రెన్యువల్ చేయొద్దని మా వాళ్లకు చెబుతుంటాను' అని అన్నారు. అలాగే థియేటర్?లు మూసివేస్తామన్న ప్రచారంపైనా ఆయన మాట్లాడారు. ఒకటో తేదీ నుంచి థియేటర్లు మూసేస్తామని ఏకపక్షంగా ఎలా అంటారని ప్రశ్నించారు. 'జూన్ 1 నుంచి థియేటర్లు మూసేస్తామనే ఎగ్జిబిటర్ల నిర్ణయంపై ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ స్పందన సమంజసమైనదే.



2వపేజీ తరువాయి...

తాజాగా జరిగిన సమావేశానికి నేను వెళ్లలేదు. నేనే కాదు 'గీతా ఆర్ట్స్' డిస్ట్రిబ్యూటర్లు, అసోసియేటెడ్ ప్రొడ్యూసర్స్‌ను కూడా వెళ్లొద్దని చెప్పాను. ఇండస్ట్రీలో ప్రస్తుతం చాలా సమస్యలు ఉన్నాయి. అందరూ వచ్చి ఏం చేయాలనేది చర్చించాలి' అని అల్లు అరవింద్ అన్నారు. 'పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో థియేటర్లు బంద్ చేస్తామనడం కరెక్ట్ కాదు. పవన్ ఇవాళ ఇండస్ట్రీకి సాయం చేస్తున్న వ్యక్తి. అలాంటిది ఇండస్ట్రీ నుంచి వెళ్లి ప్రభుత్వ పెద్దలను కలవాలి.కానీ పరిశ్రమ నుంచి ఏ సంస్థ కూడా వెళ్లి ఏపీ ప్రభుత్వాన్ని కలవలేదు' అని పేర్కొన్నారు.

### ఆ నలుగురిలో నేను కూడా లేను : దిల్ రాజు

తాజా పరిస్థితుల నేపథ్యంలో ప్రముఖ నిర్మాత దిల్? రాజు సోమవారం విలేకరులతో మాట్లాడారు. తాను కూడా ఆ నలుగురిలో లేనని అన్నారు. అంతేకాదు.. సినీ ఇండస్ట్రీలో ఆ నలుగురు విలన్లు అంటూ ప్రస్తావించారు. తాను అంతా సింగిల్ అని, సోలోగా ఉంటున్నానన్నారు. అంతేకాకుండా తాను





ఇప్పుడు చాలా ఎత్తుకు ఎదిగానని, తాను కేవలం తెలుగు మాత్రమే కాకుండా.. హైరేంజ్‌కు వెళ్తున్నానన్నారు. ఇక, రాష్ట్రంలో సినిమా థియేటర్లు మూసివేసే పరిస్థితులు ఉన్నాయని, ఇప్పటికిప్పుడు 50 థియేటర్లు మూసివేసేందుకు సిద్ధంగా ఉంటే తామే వారికి సర్ది చెప్పి థియేటర్లు నడిపిస్తున్నట్లు చెప్పారు. నైజాంలో మొత్తం 370 సింగిల్ థియేటర్లు ఉంటే, ఎస్వీసీఎస్, తమకు సంబంధించినవి కేవలం 30 మాత్రమే ఉన్నాయని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అన్నారు. "కొన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి ఉంది కాబట్టి, ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశా. అసలైన విషయం పక్కదారి పట్టకుండా వివాదాస్పద ప్రశ్నలకు తావులేకుండా దీన్ని కొనసాగిద్దాం. పర్సంటేజ్‌ల విషయంలో ఎగ్జిబిటర్లకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఏప్రిల్‌లో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొందరు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు ఈ అంశాన్ని మా దృష్టికి తీసుకొచ్చారు. వాళ్ల కష్టాలు మాకు తెలుసు. గత ఆరు నెలలుగా వస్తున్న రెవెన్యూ గురించి ఈ సందర్భంగా వారిని అడిగాం. పర్సంటేజ్ విధానం ఉంటే బాగుంటుందని వారు చెప్పారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో రెంట్ ఆర్ పర్సంటేజ్ విధానం నడుస్తోంది. మొదటి వారం బాగా రెవెన్యూ వస్తే, రెంట్ ఇస్తున్నాం. సెకండ్ వీక్ కలెక్షన్లు తగ్గగానే పర్సంటేజ్ ఇస్తున్నా. అది వాళ్లకు కష్టమైనదే. అది మా అందరికీ తెలుసు. దీనిపై చర్చిస్తున్నాం. కానీ, ఓ కొలిక్కి రాలేదు" అని అన్నారు. సరిగ్గా అదే సమయంలో 'హరి హర వీరమల్లు' విడుదల తేదీని ప్రకటించారని, ఆ తర్వాత కొన్ని కారణాల వల్ల అది వాయిదా పడిందని, తర్వాత డేట్‌ను వాళ్లు లాక్ చేయలేదని దిల్ రాజు అన్నారు. పర్సంటేజ్ సమస్య ఈస్ట్ గోదావరి నుంచి మొదలై నైజాంకు కూడా వచ్చిందని, నైజాంలో 370 సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఉంటే, ఎస్వీసీఎస్ సహా మా వద్ద ఉన్న థియేటర్లు 30 మాత్రమే అని, ఏషియన్, సురేశ్ కంపెనీలో 90 ఉన్నాయని, 250 థియేటర్లు ఓనర్లు, వాళ్లకు సంబంధించిన వాళ్లు మాత్రమే నడుపుతున్నారని సెటైర్ వేశారు. 'ఆ నలుగురు' అంటూ మీడియా ఇష్టం వచ్చినట్లు రాస్తోందని ఈ విషయంలో క్లారిటీ ఇస్తున్నానని, వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని అని దిల్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అంత దమ్ము ఎవరికీ లేదు

"పర్సంటేజ్ అంశం తెలంగాణకు వచ్చినప్పుడు ఇక్కడి ఎగ్జిబిటర్లు దానిని శిరీష్ దృష్టికి తీసుకొచ్చారని, 20 ఏళ్ల నుంచి ఆ ఎగ్జిబిటర్లతో వ్యాపారం అనుబంధం ఉందని దిల్ రాజు వెల్లడించారు. ఎగ్జిబిటర్లకు ఏం కావాలో అడగటం తప్పు లేదని, మే 18న జరిగిన ఛాంబర్ మీటింగ్‌లో ఏం జరిగిందో తెలియకుండానే మీడియా వార్తలను ప్రచురించిందన్నారు. జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేస్తామని ఎగ్జిబిటర్లు చెబితే వద్దని వారించానని, ఛాంబర్‌కు వాళ్లు పర్సంటేజ్ విషయంలో లేఖ రాశారని, వాళ్లు అనుకున్నది జరగపోతే బంద్ చేస్తామనేది కేవలం ఆలోచన మాత్రమే అని అన్నారు. ఎగ్జిబిటర్ల నిర్ణయంపై వచ్చిన వార్తలను ఖండించడం తప్పే అని, కొవిడ్ సమయంలో తప్ప ఎప్పుడు థియేటర్లు మూతపడలేదన్నారు. 56 రోజులు పరిశ్రమలో షూటింగ్ ఆపేసి ఏం సాధించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాతలందరం ఎగ్జిబిటర్ల సమస్యలపై చర్చించామని, 'హరిహర వీరమల్లు' విషయంలో తప్పుగా వెళ్లిందని దిల్ రాజు వివరించారు. పవన్‌కల్యాణ్ సినిమాలను ఆపే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదని, మంత్రి దుర్గేష్ ఫోన్ చేస్తే థియేటర్లు మూసివేయరని స్పష్టంగా చెప్పా అని పేర్కొన్నారు. తప్పుడుగా సమాచారం వచ్చిందని ఆయనకు వివరించానని, జూన్ నెలంతా పెద్ద సినిమాలున్నాయని, ఈ సమయంలో సినీ పరిశ్రమను ఎలా కాపాడుకోవాలనేదే అందరి తపన అని దిల్ రాజు సూచించారు.

### 'అబ్బా కమల్ హాసన్' బీ దిల్ రాజు వ్యాఖ్యలపై బండ్ల గణేష్ ట్వీట్?

నిర్మాత బండ్ల గణేష్ సంచలన ట్వీట్ చేశారు. పవన్‌కల్యాణ్ ప్రెస్‌నోట్‌పై దిల్‌రాజు మాట్లాడిన సమయంలో రియాక్టయ్యారు. ఆస్కార్ నటులు, కమలహాసన్లు ఎక్కువైపోయారు. వీళ్ళ నటన చూడలేకపోతున్నాం అని ఆ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇది దిల్‌రాజు గురించేనని ప్రచారం నడుస్తోంది. అయితే సరిగ్గా దిల్ రాజు ప్రెస్ మీట్ సమయంలో మరో నిర్మాత బండ్ల గణేష్ ట్వీట్ చేయడం సంచలనంగా మారింది. "ఆస్కార్ నటులు, కమల్ హాసన్లు ఎక్కువైపోయారు. వీళ్ల నటన చూడలేకపోతున్నాం" అంటూ బండ్ల గణేష్ ట్వీట్ చేశారు. దీంతో అతడు దిల్ రాజ్, అల్లు అరవింద్‌ను ఉద్దేశించే ఈ ట్వీట్ చేశాడని పలువురు చర్చించుకుంటున్నారు. సరిగ్గా దిల్ రాజు ప్రెస్ మీట్ సమయంలో ఈ ట్వీట్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మే 30 2025



# ఓటీటీలో సినిమాల జాతరే జాతర
# తెలుగులో టాప్? 6 మూవీస్?

ఓటీటీ ఫ్లాట్‌ఫామ్‌లలో ఈ మే మాసం చివరి వారంలో టీవీల్లో ఓటీటీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు సందడి అంతకు మించి అనేలా ఉండనుంది. ఎప్పటిలానే 100కు పైగా ఫ్రెష్ కంటెంట్ రానుండగా అందులో ఎక్కువ శాతం, అన్నీ ప్రధాన మైనవి, బ్లాక్ బస్టర్ హిట్ అయినవి, భారీ బడ్జెట్ చిత్రాలు ఉన్నాయి. వీటిలో నాని హిట్3 లాంటి ఫుల్ వయలెన్స్, టూరిస్ట్ ఫ్యామిలీ లాంటి సామన్య కుటంబ ఎమోషనల్ డ్రామా, మోహన్ లాల్ లేటెస్ట్ ఫ్యామిలీ, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ తుడరుమ్ వంటి మూవీస్ ఉన్నాయి. అంతేకాకుండా కెప్టెన్ అమెరికా లాంటి హాలీవుడ్ యాక్షన్, రంగాయన రఘు నటించిన కన్నడ క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్ సినిమాలు, క్రిమినల్ జస్టిస్ వంటి కోర్టు రూమ్ డ్రామా సిరీస్‌లు ఈ రెండు మూడు రోజుల్లో డిజిటల్ స్ట్రీమింగ్ కానున్నాయి. గత వారం పది రోజులుగా ఓటీటీ లో చూడడానికి సరైన కంటెంట్ లేక ఇబ్బంది పడ్డ వారికి ఇప్పుడు రెండు మూడు వారాలకు సరిపోయే కంటెంట్ వస్తోంది. ఇంకెందుకు ఆలస్యం.. మీరు ఎలాంటి సినిమా, ఏ భాషలో చూడాలనుకుంటున్నారో.. కింది లిస్టులో ఉన్న వాటిలోంచి సెలక్ట్ చేసుకుని మీకు అనువైన సమయంలో మీకున్న ఓటీటీల్లో చూసి ఎంజాయ్ చేయండి.

**14 సినిమాలు**

ఈసారి థియేటర్లలో భైరవం, షష్టిపూర్తి సినిమాలు మాత్రమే రానున్నాయి. వీటిపై పెద్దగా అంచనాల్లేవు. మరోవైపు ఓటీటీలో మాత్రం 14 మూవీస్-వెబ్ సిరీసులు స్ట్రీమింగ్ కాబోతున్నాయి. వీటిలో మూడు మాత్రం కచ్చితంగా చూడాల్సిన జాబితాలో ఉంటాయి. ఓటీటీల్లో స్ట్రీమింగ్ కాబోయే చిత్రాల విషయానికొస్తే.. నాని 'హిట్ 3', సూర్య 'రెట్రో' సినిమాలతో పాటు అజ్ఞాతవాసి అనే కన్నడ డబ్బింగ్ మూవీని మాత్రం అస్సలు మిస్ కావొద్దు. వీటితో పాటు వీకెండ్‌లో మరికొన్ని సడన్ రిలీజ్‌లు ఉండొచ్చు. ఈ వారం ఓటీటీ వేదికపై దక్షిణాదినుంచి నాలుగు భిన్న భాషల హిట్ సినిమాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. ఒక్కరోజు కూడా విడిపోకుండా వరుసగా విడుదలవుతున్న ఈ సినిమాలు, బోర్ కొట్టే వీకెండ్‌ను సినిమా పండుగగా మార్చే అవకాశం కల్పిస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్, జియో హాట్‌స్టార్, జీ5 వేదికలపై సౌత్ సినిమాలు బాక్సాఫీస్ విజయం తర్వాత డిజిటల్ విజయం సాధించేందుకు సిద్ధమవుతున్నాయి.

**టాప్-6 సినిమాలు**

ఈ వారంలో ఓటీటీల్లో సూపర్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. హిట్ 3 ఇదే వారం ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఓ తమిళ యాక్షన్ మూవీ కూడా వచ్చేయనుంది. ఓ హాలీవుడ్ మూవీ రానుంది. టాప్-5 చిత్రాలు ఇవే. ఈ మే చివరి వారంలో ఓటీటీల్లోకి అదిరిపోయే సినిమాలు ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యాయి. ముఖ్యంగా 6 చిత్రాలపై ఫోకస్ ఎక్కువగా ఉంది. నాని సూపర్ హిట్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'హిట్ 3' స్ట్రీమింగ్?కు రెడీ అయింది. సూర్య హీరోగా నటించిన యాక్షన్ చిత్రం కూడా అడుగుపెట్టనుంది. ఓ కన్నడ చిత్రం, ఓ హాలీవుడ్ క్రేజీ మూవీ కూడా రానున్నాయి.

**హిట్ 3**

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్ 3' సినిమా మే 29వ తేదీన నెట్?ఫ్లిక్స్ ఓటీటీ ప్లాట్?ఫామ్?లోకి రానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీలో ఎంట్రీ ఇవ్వనుంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం మే 1వ తేదీన థియేటర్లలో విడుదలైంది. రూ.100కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బ్లాక్?బస్టర్ అయింది. ఈ చిత్రంలో నాని సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్?గా నటించారు. హిట్ 3 మూవీని ఈ గురువారం మే 29 నుంచి నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో చూసేయవచ్చు.

**అజ్ఞాతవాసి**

కన్నడ క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్ మూవీ 'అజ్ఞాతవాసి' చిత్రం మే 28వ తేదీన జీ5 ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనుంది. ఈ మూవీలో రంగనాయన రఘు, పావన గౌడ లీడ్ రోల్స్ చేశారు. డైరెక్టర్ జనార్ధన చిక్కన్న తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 11న థియేటర్లలో రిలీజై మంచి టాక్ తెచ్చుకుంది. మే 28న జీ5లో ఈ అజ్ఞాతవాసి చిత్రం రానుంది.

**రెట్రో**

తమిళ స్టార్ హీరో సూర్య, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటించిన రెట్రో సినిమా మే 31వ తేదీన నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో ఎంట్రీ ఇవ్వనుంది. ఈ రొమాంటిక్ యాక్షన్ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించారు. మే 1న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి మిక్స్ టాక్ వచ్చినా సూపర్ హిట్ అయింది. గ్యాంగ్?ల మధ్య గొడవలు, లవ్ స్టోరీతో ఈ చిత్రం రూపొందింది. రెట్రో చిత్రం మే 31న తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో నెట్?ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుంది.

**కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూవరల్డ్**

హాలీవుడ్ సూపర్ హిట్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూవరల్డ్' మే 28వ తేదీన జియోహాట్?స్టార్ ఓటీటీలోకి రెగ్యులర్ స్ట్రీమింగ్?కు రానుంది. ఇప్పటికే కొన్ని ఓటీటీల్లో రెంటల్ విధానంలో ఉన్న ఈ చిత్రం ఇప్పుడు హాట్?స్టార్ ఓటీటీలో సాధారణ స్ట్రీమింగ్?కు అడుగుపెడుతోంది. ఆంటోనీ మాకీ, డానీ రేమీరెజ్, షిహా హాస్ లీడ్ రోల్స్ చేసిన ఈ చిత్రం ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదలైంది. జూలియస్ ఓనాహ్ దర్శకత్వం వహించిన కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూవరల్డ్ మంచి హిట్ సాధించింది.

**ఏ విడోస్ గేమ్**

స్పానిష్ క్రైమ్ డ్రామా సినిమా 'ఓ విడోస్ గేమ్' నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో మే 30వ తేదీన డైరెక్ట్ స్ట్రీమింగ్?కు రానుంది. ఈ మూవీలో ఇవానా బకెరో, ట్రిస్టన్ ఉలావీ ప్రధాన పాత్రలు పోషించారు. ఇటీవల వచ్చిన ఈ చిత్రం ట్రైలర్ ఆసక్తి కలిగించింది. ది విడోస్ గేమ్ చిత్రానికి కార్లోస్ సెడెస్ దర్శకత్వం వహించారు.

**మలయాళంలో మోహన్‌లాల్ నటించిన 'తుదరుం'**

మలయాళ మెగాస్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన 'తుదరుం' సినిమా ఈ నెల 30 నుంచి జియో హాట్ స్టార్ లో అందుబాటులోకి రానుంది. శోభన కథానాయికగా నటించిన ఈ చిత్రానికి మలయాళ ఇండస్ట్రీలో భారీ హిట్ టాక్ వచ్చింది. ఎమోషనల్ డ్రామా నేపథ్యంలో సాగిన ఈ చిత్రం ప్రేక్షకుల మదిలో స్థానం దక్కించుకుంది. ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా ఆకట్టుకున్న ఈ సినిమా, మలయాళ భాషను అర్థం చేసుకునేవారికే కాదు, అనువాదం రూపంలో ఇతర భాషల ప్రేక్షకులకు కూడా అందుబాటులోకి రావడం విశేషం. ఒరిజినల్‌గా మలయాళంలో వచ్చినప్పటికీ, ఈ కథలోని భావోద్వేగాలు యూనివర్సల్‌గా కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

**ఓటీటీలో ఇంకా..!**

**నెట్‌ఫ్లిక్స్**

మైక్ బిర్బిగిలియా (ఇంగ్లీష్ సినిమా) - మే 26
కోల్డ్ కేస్: ద టైలీనాల్ మర్డర్స్ (డాక్యుమెంటరీ సిరీస్) - మే 26
హిట్ 3 (తెలుగు సినిమా) - మే 29
ఏ విడోస్ గేమ్ (స్పానిష్ మూవీ) - మే 30
లాస్ట్ ఇన్ స్టార్ లైట్ (కొరియన్ సినిమా) - మే 30
ద హార్ట్ నోస్ (స్పానిష్ మూవీ) - మే 30
రెట్రో (తెలుగు సినిమా) - మే 31

**హాట్‌స్టార్**

కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ (ఇంగ్లీష్ మూవీ) - మే 28
క్రిమినల్ జస్టిస్ సీజన్ 4 (తెలుగు డబ్బింగ్ సిరీస్) - మే 29
ఏ కంప్లీట్ అన్‌నోన్ (ఇంగ్లీష్ సినిమా) - మే 31

**జీ5**

అజ్ఞాతవాసి (కన్నడ సినిమా) - మే 28

**సోనీ లివ్**

కంఖజురా (హిందీ సిరీస్) - మే 30

**ఆపిల్ ప్లస్ టీవీ**

బోనో: స్టోరీస్ ఆఫ్ సరండర్ (ఇంగ్లీష్ మూవీ) - మే 30
లులు ఇన్ రైనోసిరోస్ (ఇంగ్లీష్ సినిమా) - మే 30

వోగ్ బ్యూటీ అండ్ వెల్నెస్ ఆనర్స్ కార్యక్రమానికి హాజరైన నటి సమంత రూత్ ప్రభు సోమవారం సాయంత్రం బ్రౌన్ కలర్ డ్రెస్ లో అదరగొట్టింది. ఓ ఫొటోగ్రాఫర్ అకౌంట్ లో పోస్ట్ చేసిన వీడియోలో ఆమె చాలా అందంగా కనిపించింది. ఈవెంట్ కోసం లోపలికి వెళ్లేముందు లోపలికి వెళ్లేముందు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ లుక్ లో సమంత హాట్ గా కనిపించింది. ఆమె స్టన్నింగ్ లుక్ వైరల్ గా మారింది. ఈ ఫొటోలలో సమంత బ్రౌన్ కలర్ (గోధుమ రంగు) డ్రెస్‌లో అదరగొట్టింది. ఆ డ్రెస్ పక్కన, ఛాతి దగ్గర కటౌట్ లాంటి డిటైలింగ్‌తో కనిపిస్తుంది. మ్యాచింగ్ హీల్స్, న్యూట్రల్ మేకప్, లూజ్ వేవ్ హెయిర్ తో ఆమె ఈ లుక్ ను మరింత అట్రాక్టివ్ గా మార్చింది. డిజైనర్ క్రేషా బజాజ్ తో కలిసి కొన్ని ఫోటోలకు ఫోజులిచ్చిన సమంత ఆ తర్వాత స్టాప్ అండ్ పోజులో మరికొన్ని సోలో ఫోటోలకు ఫోజులిచ్చింది.

## కేన్స్ కు పంపించాల్సింది

సమంత లుక్ వైరల్ గా మారింది. దీనిపై ఫ్యాన్స్ రియాక్టవుతున్నారు. వారిలో ఒకరు హార్ట్ ఎమోజీలతో "మమ్మీ" అని కామెంట్ చేశారు. మరొకరు 'ఓఎంజీ ఆమె చాలా బరువు తగ్గింది' అని రాశారు. 'ఆ డ్రెస్ (ఫైర్ ఎమోజీ)' అని ఓ అభిమాని కామెంట్ చేయగా.. 'కేన్స్ లో భారత్ కు ప్రాతినిధ్యం వహించాల్సింది.. మేం చెత్తను పంపించాం' అని మరో అభిమాని పేర్కొన్నారు. ఒకరు ఆమెను 'క్వీన్ ఆఫ్ ది ఇండియన్ సినిమా' అని పిలుచుకోగా, మరికొందరు హార్ట్ ఎమోజీలతో కామెంట్లు చేశారు. మయోసైటిస్ కోసం ఆమె తీసుకున్న యాంటీ ఇన్ఫ్లమేటరీ డైట్ బరువు పెరగకుండా నిరోధిస్తుందని సమంత గతంలో తెలిపింది. సారా టెండూల్కర్, శిల్పా శెట్టి, టైగర్ ష్రాఫ్, కృష్ణ ష్రాఫ్, భూమి ఫడ్నేకర్, అదితి రావు హైదరి వంటి పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రొడ్యూసర్ గా

చివరగా 2023లో వచ్చిన శాకుంతలం, ఖుషి చిత్రాల్లో సమంత నటించింది. 2024 లో ఆమె రాజ్  డీకే ప్రైమ్ వీడియో వెబ్ సిరీస్ సిటాడెల్: హనీ బన్నీలో వరుణ్ ధావన్ తో కలిసి యాక్ట్ చేసింది. ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ స్థాపించి సమంత నిర్మాతగా మారింది. ప్రొడ్యూసర్ గా శుభం మూవీని నిర్మించింది. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ కోసం రాజ్ అండ్ డీకే 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్ డమ్', తన నిర్మాణ సంస్థ కోసం 'మా ఇంటి బంగారం' చిత్రాల్లో నటిస్తోంది సామ్. రాజ్ అండ్ డీకే ద్వయంలో ఒకరైన దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేటింగ్ చేస్తోందని ఇటీవల పుకార్లు వచ్చాయి. అయితే ఆ పుకార్లకు ఆమె టీమ్ ఫుల్ స్టాప్ పెట్టింది.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర






# బర్త్‌డే స్పెషల్



నిఖిల్ సిద్దార్థ ఒక తెలుగు సినీ నటుడు. హ్యాపీ డేస్ చిత్రంతో సినీ రంగప్రవేశం చేశాడు. హైదరాబాద్ నవాబ్స్ చిత్రానికి సహాయ దర్శకుడిగా సినీరంగ ప్రవేశం చేశాడు. హ్యాపీ డేస్ చిత్రంలో నటించకముందు పలుచిత్రాలలో చిన్న చిన్న పాత్రలు చేశాడు. నిఖిల్ హైదరాబాద్‌లో బేగంపేటలో జూన్ 1 1985న జన్మించాడు. బేగంపేటలోని హైదరబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రాథమిక విద్యను పూర్తి చేశాడు. పాఠశాలలో అతడు తనకు తానుగా "బేగంపేట బోయ్"గా చెప్పుకొనేవాడు.

ముఫాఖం ఝా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ చదువుకున్నాడు. నిఖిల్ తో 'కార్తికేయ' చిత్రాన్ని తెరకెక్కించి హిట్ కొట్టిన దర్శకుడు చందూ మొండేటి ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ గా ఎదిగారు. చందూ మొండేటి కెరీర్‌కు మంచి స్టార్ ఇచ్చిన చిత్రం 'కార్తికేయ'. అయితే ఈ సినిమా మహేశ్ బాబు 'ఖలేజా' నుంచే పుట్టిందంట. 'ఖలేజా'నుంచి స్ఫూర్తి పొంది 'కార్తికేయ అండ్ కార్తికేయ 2' చిత్రాల కథలను డెవలప్ చేశారంట చందూ మొండేటి. 'కార్తికేయ, కార్తికేయ 2' కథలు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఏదేమైనా నిఖిల్ కెరీర్ 'కార్తికేయ' తర్వాత స్పీడ్ అందుకుంది. ప్రస్తుతం భారీ చిత్రాల్లో నటిస్తున్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మే 30 2025



డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమాను జూన్ 28న రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్‌లో విష్ణు మంచు కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. ఆల్రెడీ యూఎస్‌లో 'కన్నప్ప' టూర్‌ని ముగించుకుని వచ్చారు. తాజాగా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా పాడిన 'శ్రీకాళ హస్తి' పాటను విడుదల చేశారు. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతీ పాట పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అరియానా, వివియానా పాడిన ఈ ప్రత్యేకమైన పాటను బుధవారం (మే 28) నాడు కాశీ విశ్వనాథ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మోహన్ బాబు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, రచయితలు తోట ప్రసాద్, ఆకుల శివ, అర్పిత్ రాంకా వంటి వారు పాల్గొన్నారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన ఈ పాట భక్తి, భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఉంది. సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ సాహిత్యం శ్రీ కాళ హస్తి దైవిక వారసత్వాన్ని అందంగా వివరిస్తుంది.

విష్ణు మంచు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటకు ప్రాణం పోస్తూ ప్రతీ ఒక్కరి హృదయాల్ని తాకేలా ఆలపించారు. ఇక ఈ లిరికల్ వీడియోలో అరియానా, వివియానా కనిపించిన విజువల్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. సుందరమైన ప్రదేశాలలో చిత్రీకరించిన ఓ విజువల్ వండర్‌గా అందరినీ మెప్పించనుంది. ఈ పాట రాబోయే తరాలకు 'శ్రీ కాళ హస్తి' ఆలయ విశిష్టతకు చిహ్నంగా ఉంటుంది.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం మే 30 2025



**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, మూడు గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మరో గీతం 'తార తార' విడుదలైంది. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చిత్ర బృందం చెన్నైలో ఘనంగా నిర్వహించింది.**

'తార తార' గీతం మనసుని హత్తుకునేలా శ్రావ్యంగా ఉంది. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ పై చిత్రీకరించిన ఈ గీతం వెండితెరపై ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. ఇద్దరి జోడి చూడటానికి ఎంతో అందంగా ఉంది. లిరికల్ వీడియోలో భారీతనం కనిపిస్తోంది. ఎం.ఎం. కీరవాణి సంగీతం హృద్యంగా ఉంది. శ్రీ హర్ష తన సాహిత్యంతో పాటకు మరింత అందం తీసుకొచ్చారు. లిప్సిక భాష్యం, ఆదిత్య అయ్యంగార్ ఈ గీతాన్ని ఆలపించిన తీరు కట్టిపడేసింది. ప్రస్తుతం 'తార తార' గీతం సామజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

'తార తార' గీతావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం మాట్లాడుతూ, "చెన్నైతో నాకు మంచి అనుబంధం ఉంది. పలు గొప్ప తెలుగు సినిమాలను తమిళ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాను. అలాగే పలు తమిళ సినిమాలను తెలుగులో ప్రేక్షకులకు అందించాను. ముఖ్యంగా 'ఇండియన్' చిత్రం నిర్మాతగా నాకు ఎంతో పేరు తీసుకొచ్చింది. సినిమా ద్వారా వినోదంతో పాటు, ఏదో ఒక సందేశం ఇవ్వాలనేది నా తపన. 90 శాతానికి పైగా నా సినిమాలు విజయం సాధించాయి. నా కుమారుడు జ్యోతికృష్ణ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. చిన్న వయసులోనే గొప్ప కథలతో ప్రముఖ దర్శకులను మెప్పించాడు. ఇప్పుడు పాన్ ఇండియా చిత్రం హరి హర వీరమల్లు బాధ్యతను క్రిష్ గారి దగ్గర నుంచి తీసుకొని, సినిమా అద్భుతంగా రావడంలో కీలక పాత్ర పోషించాడు. ఐదు సంవత్సరాలు ఎంతో కష్టపడి ఈ సినిమాని రూపొందించాము. కీరవాణి గారు అద్భుతమైన సంగీతం అందించారు. ఈ సినిమా కోసం ఐదేళ్లు వెచ్చించిన నిధి అగర్వాల్ కి ప్రత్యేక కృత్జ్ఞతలు." అన్నారు.

చిత్ర సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, "ఎ.ఎం. రత్నం గారి ముఖంలో నేను కోపం ఎప్పుడూ చూడలేదు. శాంతంగా, చిరునవ్వుతో ఉంటారు. ఆయన రియల్ హీరో. హరి హర వీరమల్లు సినిమా ఘన విజయం సాధిస్తుందని నేను నమ్ముతున్నాను. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి సినిమా అంటే సంగీతంలో పవర్ కనిపించాలి. సంగీత విషయంలో జ్యోతికృష్ణ నాకెంతో స్వేచ్ఛను ఇచ్చాడు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు. ఈ చిత్రం ఘన విజయం సాధించి.. ఎ.ఎం. రత్నం గారికి, జ్యోతికృష్ణకి సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను." అన్నారు.

చిత్ర దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ, "అజిత్ గారి సూచన మేరకు నాన్నగారి లెగసీని కంటిన్యూ చేయాలనే ఉద్దేశంతో.. డైరెక్షన్ ను పక్కనపెట్టి, కొన్నేళ్లు ప్రొడక్షన్ వైపు ఉన్నాను. అదే మాట పవన్ కళ్యాణ్ గారు. ఎ.ఎం. రత్నం గారి పేరు నిలబెట్టాలని చెప్పారు. పవన్ కళ్యాణ్ కేవలం నటుడు మాత్రమే కాదు.. తెలివైన వారు, ఎన్నో విభాగాల్లో పట్టుంది. రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారు. 'హరి హర వీరమల్లు' విషయంలో పవన్ కళ్యాణ్ గారు మాకు ఎంతో సపోర్ట్ చేశారు. 'అసుర హననం' పాటలో ఫైట్ కి కూడా ఆయన కొరియోగ్రఫీ చేశారు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఈ చిత్ర కథ ఉంటుంది. పవన్ కళ్యాణ్ పోషించిన వీరమల్లు పాత్ర మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉంటుంది. సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పేలా ఉంటుంది. ఆరోగ్యం బాలేనప్పుడు కూడా పవన్ కళ్యాణ్ ఈ సినిమా కోసం పనిచేశారు. సాంకేతికంగా ఈ సినిమా ఉన్నతంగా ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి గ్రాఫిక్స్ కంపెనీ ఈ చిత్రం కోసం పని చేశాయి. భారీస్థాయిలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మే 30 2025


టాలీవుడ్‌లో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు "సందీప్ రెడ్డి వంగా". అర్జున్ రెడ్డి సినిమాతో టాలీవుడ్‌లో సపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకొని.. ఆ తర్వాత ఊహించని విధంగా బాలీవుడ్‌లో తన రెండో సినిమాని డైరెక్ట్ చేశారు. అర్జున్ రెడ్డి చిత్రాన్ని "కబీర్ సింగ్"గా రీమేక్ చేసి అక్కడ కూడా బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఇక రీసెంట్ గానే స్టార్ హీరో రణ్ బీర్ కపూర్‌తో కలిసి "యానిమల్" చిత్రాన్ని తెరకెక్కించి రికార్డులు తిరగరాశాడు. దాంతో చేసింది తక్కువ సినిమాలే అయినా స్టార్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. అయితే సందీప్ సినిమాల విషయాన్ని పక్కనపెడితే స్వతహాగా కూడా ముక్కుసూటిగా ఉంటూ మొహం మీదే విషయాన్ని చెప్పేస్తారు. ఇంటర్వ్యూల్లో, పలు కార్యక్రమాల్లో సైతం ఈ రకమైన ధోరణిని గమనించవచ్చు. అదే తరహాలో ఆయన ట్విట్టర్ వేదికగా ఓ విషయం గురించి ఫైర్ అవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌తో "స్పిరిట్" చిత్రాన్ని తెరకెక్కించే పనిలో ఉన్నారు సందీప్. పాన్ వరల్డ్ మూవీగా రాబోతున్న ఈ చిత్రం తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో రూపొందించనున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ పాత్రలో నటించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ కి జోడీగా యానిమల్ ఫేమ్ " త్రిప్తి డిమ్రి " నటించనుందని రీసెంట్ గానే ప్రకటించారు. అయితే అంతకు ముందు దీపికా పదుకునేని ఈ సినిమాలో హీరోయిన్ గా తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ దీపికా రూ.15 కోట్ల పారితోషికం డిమాండ్ చేయడం.. సినిమా కోసం షరతులు పెట్టిందని గుసగుసలు వినిపించాయి. ఆ విషయంలోనే దీపికాకు - సందీప్ కి మనస్పర్ధలు వచ్చి ఆమెను సినిమా నుంచి తప్పించారని సోషల్ మీడియా కోడై కూస్తుంది. ఈ క్రమంలోనే బాలీవుడ్ నటి పీఆర్ టీం స్పిరిట్ స్టోరీని లీక్ చేసినట్లు సమాచారం. దీంతో దీపిక పదుకొణె, ఆమె పీఆర్ టీమ్‌పై సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'డర్టీ పీఆర్ గేమ్స్' అంటూ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ మేరకు ఆ పోస్టులో.. నేను ఒకరికి కథ చెప్పినప్పుడు వారిపై వంద శాతం నమ్మకంతో చెబుతాను. తమ మధ్య నాన్ డిస్క్లోజర్ అగ్రిమెంట్ ఉంటుంది. కానీ మీరు ఓ యంగ్ నటిని కిందకు లాగడం, ఆమెను విమర్శించడం, నా స్టోరీని లీక్ చేయడం ఇదేనా మీ ఫెమినిజం. ఒక సినిమా కోసం ఎన్నో ఏళ్లు కష్టపడాల్సి వస్తుంది. నాకు సినిమానే ప్రపంచం.. మీకు ఇది అర్థం కాదు. ఎప్పటికీ అర్థం చేసుకోలేరు కూడా అంటూ ట్వీట్ చేశారు. మీరు ఇలా ఏం చేసినా నన్ను ఏం చేయలేరు.. ఈ సారి మొత్తం స్టోరీని లీక్ చేసుకోండి అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 30 2025




ప్రస్తుతం ఉన్న తరుణంలో ఓ ఫ్యామిలీ ఎమోషన్స్, కుటుంబ కథా చిత్రాలు, విలువలను చాటి చెప్పే కథల్ని నిర్మించడం అంటే మామూలు విషయం కాదు. అలాంటి ఓ సందేశాత్మక చిత్రంగా 'షష్టిపూర్తి' సినిమాను రూపేశ్ నిర్మించారు. నిర్మాతగానే కాకుండా హీరోగానూ నటించారు. డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన, ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రల్లో ఈ చిత్రాన్ని పవన్ ప్రభ తెరకెక్కించారు. మా ఆయి (%హీూూ-ూూ×జు%) ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదల కాబోతోంది. ఈ క్రమంలో హీరో, నిర్మాత రూపేశ్ మంగళవారం (మే 27) నాడు మీడియాతో ముచ్చటిస్తూ సినిమా గురించి ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన విశేషాలివే..

'షష్టిపూర్తి' కథ నాకు చాలా నచ్చింది. ప్రస్తుతం ఇలాంటి కథలే రావడం లేదు. హింసతో కూడిన చిత్రాలే వస్తున్నాయి. ఇలాంటి విలువలతో స్క్రిప్ట్ నా వద్దకు రావడంతో ఎంతో ఆనందించాను. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి. ఈ చిత్రాన్ని నిర్మించడం ఆనందంగానే ఉన్నా.. నటించడాన్ని ఎక్కువగా ఎంజాయ్ చేశాను.

'షష్టిపూర్తి' పూర్తిగా కల్పిత చిత్రమే. కానీ ఇందులోని పాత్రల్ని చూస్తే ఆడియెన్స్ మాత్రం తమని తాము చూసుకున్నట్టుగా కనెక్ట్ అవుతారు. ప్రస్తుతం అసలు స్వచ్ఛమైన ప్రేమను కూడా చూపించడం లేదు. ఇందులో కుటుంబ అంశాలతో పాటుగా అన్ని రకాల ఎమోషన్స్‌ను చూపించాం.

'షష్టిపూర్తి' కథను రాజేంద్ర ప్రసాద్ గారి కోసమే పవన్ ప్రభ రాసుకున్నారు. ఆయన కొడుకుగా నటించే వారిది కొత్త మొహం అయితే ఎలాంటి అంచనాలు లేకుండా సినిమాను చూస్తారు. అందుకే కొత్త ఫేస్ కోసం దర్శకుడు చూశారు. చివరకు నేను ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాను.

ఇళయరాజా మ్యూజిక్‌తో సినిమా స్థాయి పెరిగింది. ఆయన మాకు ఎంతో సహకరించారు. ప్రతీ పాటకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం





బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెళ్తుంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథ మీ వద్దకు ఎలా వచ్చింది ?**

నిర్మాత బెల్లంకొండ సురేష్ ఈ కథ గురించి ఫోన్ చేసి చెప్పారు. ఆయన జడ్జిమెంట్ మీద నాకు నమ్మకం ఉంది. శశి కుమార్ క్యారెక్టర్ గురించి చెప్పారు. నేను సినిమా చూశాను. చాలా నచ్చింది. ఇది యూనివర్సల్ సబ్జెక్ట్. తమిళ్లో దీన్ని ఒక రస్టిక్ విలేజ్ డ్రామా లా చేశారు. దిన్ని తెలుగు నేటివిటికి తగ్గట్టు చేంజెస్ చేయడం జరిగింది. గరుడన్ చూసిన తర్వాత కూడా ఈ సినిమా చూస్తే ఒక ఒరిజినల్ ఫిల్మ్ చూసిన ఫీలింగ్ కలుగుతుంది.

**మీ ముగ్గరు ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ చూస్తుంటే చాలా అద్భుతంగా కుదిరినట్టుగా అనిపిస్తుంది. దీనికోసం ఏదైనా హోంవర్క్ చేశారా ?**

మాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. పర్సనల్‌గా కూడా మేము చాలా క్లోజ్. మా మధ్య చాలా కంఫర్ట్ ఉంటుంది. డైరెక్టర్ విజయ్‌కి చాలా క్లారిటీ ఉంది. ఏ క్యారెక్టర్ నుంచి ఎలాంటి పర్ఫార్మన్స్ కావాలో తనకి తెలుసు. మాకు కూడా చాలా ఫ్రీడమ్ ఇచ్చాడు. ఇందులో ప్రతి పాత్రకి ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ కి ఎమోషనల్ డెప్త్ ఉంటుంది.

**ఇకపై మీ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రాబోతున్నాయా?**

చిన్న బ్రేక్ తీసుకోవాలనుకున్నాను. అది కాస్త పెద్ద బ్రేక్ అయింది.(నవ్వుతూ) ఇకపై రెగ్యులర్‌గా సినిమాలు వస్తాయి. సుందరకాండ ఆల్మోస్ట్ పూర్తయింది. జూలైలో రిలీజ్ ఉండొచ్చు. నెక్స్ట్ ఫిల్మ్ ఆగస్టులో స్టార్ట్ చేయబోతున్నాను.

**మనోజ్, సాయి శ్రీనివాస్ తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

-మనోజ్ నాకు చిన్నప్పటినుంచి తెలుసు. ఈ సినిమాతో చాలా పర్సనల్ బాండ్ వచ్చింది. సాయి నాకు 2010 నుంచి తెలుసు. తను డాన్స్ ప్రాక్టీస్ చేస్తుండేవాడు. అప్పటినుంచి తను పరిచయం. నిజానికి సురేష్ గారితో ఒక సినిమా చేయాలి.కానీ అది కుదరలేదు. ఈ సినిమాతో మేమంతా మరింత దగ్గరయ్యాం.

**జయసుధ క్యారెక్టర్ గురించి ?**

ఇందులో జయసుధ బామ్మ క్యారెక్టర్ చేశారు. జయసుధగారు లెజెండరీ. సార్ వచ్చారు తర్వాత వారితో వర్క్ చేయడం ఆనందాన్ని ఇచ్చింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 30 2025



ఈ సంవత్సరం ప్రతిష్ఠాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పలువురు భారతీయ నటీమణులు, హీరోలు పాల్గొన్నారు. షారుఖ్ ఖాన్, ఐశ్వర్యా రాయ్, ఊర్వశి రౌతెలా, ప్రణీతా సుభాష్.. ఇలా ఎందరో స్టార్స్ రెడ్ కార్పెట్ పై నడిచారు. అయితే లేటుగా వచ్చినా కేన్స్‌లో అదరగొట్టింది బాలీవుడ్ అందాల తార అలియా భట్. కలర్ ఫుల్ డ్రెస్సుల్లో ముస్తాబై రెడ్ కార్పెట్ పై నడిచి అందరినీ చూపు తిప్పుకోనివ్వకుండా చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతున్నాయి. కాగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమానికి కూడా అలియాభట్ ముఖ్య అతిథిగా హాజరైంది. కేన్స్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో కూడా పాల్గొంది. ఈ సమయంలో పలు ప్రశ్నలకు అలియా భట్ సమాధానమిచ్చింది. ఈ సందర్భంగా అలియా ఒక ప్రతిభావంతుడైన దక్షిణ భారత నటుడి గురించి కూడా మాట్లాడటం విశేషం. అతనెవరో కాదు పుష్ప 2 విలన్ ఫహద్ ఫాజిల్.

‘ఫహద్ ఫాజిల్ నటనంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాలు నేను బాగా చూస్తాను. ఫహద్ ఫాజిల్ ప్రతిభను నేను చాలా గౌరవిస్తాను. ఆయనొక అద్భుతమైన పెర్ఫార్మర్. ఫహద్ తో కలిసి పనిచేయడమనేది నాకు దక్కిన ఓ గొప్ప గౌరవంగా భావిస్తాను. ఏదో ఒక రోజు ఆ ఛాన్స్ వస్తుందని అనుకుంటున్నాను. ఈ మధ్యన మలయాళ చిత్ర పరిశ్రమ అద్భుతమైన సినిమాలను ఇస్తోంది. ఆ సినిమా పరిశ్రమ పట్ల నాకు చాలా గౌరవం ఉంది. మలయాళ నటుడు రోషన్ మాథ్యూతో కలిసి ‘డార్లింగ్స్’ సినిమాలో నటించాను. అతనిలో అద్భుతమైన ప్రతిభ ఉంది. ఆయన హిందీ ప్రేక్షకులకు కూడా ఇష్టమైన నటుడు అని చెప్పుకొచ్చింది అలియా.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర





ఇస్మార్ట్ బ్యూటీ నభా మరోసారి తన గ్లామరస్ లుక్స్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. స్టైలిష్ బ్రాలెట్‌కు స్పోర్ట్ ట్రౌజర్ ధరించి తన ఫిట్ ఫిజిక్ తో అందాల ఆరబోత చేసింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలుగు ప్రేక్షకులను తన చలాకీతనం, గ్లామర్ మంత్రముగ్ధులను చేసిన నభా.. మరోసారి గ్లామరస్ ఫొటో షూట్ తో నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. స్టన్నింగ్ ఫోజులతో నభా హాట్ అందాలు కుర్రాళ్లను మైమరిపిస్తున్నాయి.

# ట్రాక్ ప్యాంట్ లో నభా హాట్ ఫొటో షూట్

స్టైలిష్ బ్రాలెట్‌కు స్పోర్ట్ ట్రౌజర్ ధరించి తన ఫిట్ ఫిజిక్ తో అందాల ఆరబోత చేసింది. నాజూకు నడుమందాలతో చూపిస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలపై సోషల్ మీడియాలో లైకులు వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు. నభా ప్రస్తుతం ‘స్వయంభూ’ సినిమాలో ఫీమేల్ లీడ్ గా నటిస్తోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 30 2025




సౌత్ ఇండస్ట్రీలో తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలకుపైగా అందం, అభినయంతో సినీ పరిశ్రమను ఏలేస్తోంది. తెలుగుతోపాటు తమిళం, మలయాళం భాషలలో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ ఇప్పటికీ టాప్ హీరోయిన్ గా దూసుకుపోతుంది. ఇటీవలే పొన్నియిన్ సెల్వన్, లియో వంటి హిట్స్ తర్వాత త్రిష క్రేజ్ మరింత పెరిగింది. ఇటీవలే పొన్నియిన్ సెల్వన్, లియో వంటి హిట్స్ తర్వాత త్రిష క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పుడు అజిత్ సరసన విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాలతో మరిన్ని హిట్స్ ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. 'జోడి' సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన తర్వాత మౌనం పెసియాదే మూవీతో హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. తక్కువ సమయంలోనే పాన్ ఇండియా లెవల్లో తనదైన ముద్ర వేసింది. ఇప్పుడు దక్షిణ భారతదేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నటిగా, అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్ గా మారింది. ప్రస్తుతం త్రిష కమల్ హాసన్ సరసన థగ్ లైఫ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు మణిరత్నం దర్శకత్వం వహిస్తున్నారు. 42 ఏళ్ల వయసులోనూ ఈ ముద్దుగుమ్మ కుర్ర హీరోయిన్స్‌కు గట్టిపోటీ ఇస్తుంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.



పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌లతో దూసుకుపోతున్న రెబెల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలసి చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ “స్పిరిట్”. యానిమల్ ఫేం త్రిప్తి డిమ్రీ ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా ఎంపికైనట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు.

యానిమల్ చిత్రంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న త్రిప్తి, దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో మళ్లీ పనిచేయడం పట్ల, అలాగే ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేయడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

దర్శకుడు సందీప్ రెడ్డి వంగా “స్పిరిట్” ను తొమ్మిది భాషల్లో విడుదల చేస్తామని అనౌన్స్ చేశారు. ఇది పాన్ వరల్డ్ విజన్‌ని తెలియజేస్తోంది.

భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, కృష్ణన్ కుమార్, మురాద్ ఖేతానీ నిర్మిస్తున్న ఈ చిత్రం, భారత సినిమా చరిత్రలోనే ఒక గొప్ప ప్రాజెక్టుగా నిలవనుంది.

రెబెల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేయబోతోంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





అందాల ప్రదర్శనలో అంజలి ఎప్పుడూ ఇంట్రెస్ట్ చూపించదు. కానీ తాజాగా అంజలి కూడా టాప్ గేర్ వేసి అందాలను ప్రదర్శించడంలో దూసుకుపోయేందుకు రెడీగా ఉన్నట్టు కనిపిస్తోంది. అంజలి చీరకట్టుని చూసి, ఆమె అందాల్ని చూసి అంతా ఫిదా అవుతున్నారు. అంజలి మొదటి నుంచీ తెరపై అందాలను ప్రదర్శించేందుకు విరుద్ధం. కేవలం నటన, తన ప్రతిభ మీదే ఆధార పడి వస్తోంది. ఇక తెలుగు సినిమాల్లో అయితే ఎప్పుడూ కూడా అందాల ప్రదర్శించే, గ్లామర్ రోల్స్ పాత్రలను పోషించలేదు. నటనకు ప్రాధాన్యం, పాత్రకు ఇంపార్టెంట్స్ ఉంటే తప్పా సినిమాల్ని ఎంచుకునేది కాదు. ఇక అంజలి మడికట్టుకుని కూర్చోవడంతో చాలా మంది దర్శక, నిర్మాతలు ఆమెను తమ తమ సినిమాల్లో తీసుకోలేదు. అయినా అంజలి ఎప్పుడూ తన రూల్స్‌ను అతిక్రమించలేదు. తమిళం, తెలుగులో అంజలికి మంచి ఆఫర్లు వచ్చాయి. ఆమె ఖాతాల్లో మంచి హిట్ చిత్రాలు కూడా ఉన్నాయి. లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ అంజలి మెప్పించింది. ఇక ఈ సంక్రాంతికి తెలుగులో గేమ్ ఛేంజర్ అంటూ వచ్చింది. తమిళంలో పాత సినిమానే అయినా విశాల్ మద గద రాజ చిత్రంతో ఆకట్టుకుంది. తమిళంలో ఈ మూవీ బాగానే ఆడింది. అక్కడ ఈ మూవీకి మంచి కలెక్షన్లు వచ్చి హిట్టుగా నిలిచింది.

ఇక ఇక్కడ గేమ్ ఛేంజర్ మాత్రం బోల్తా కొట్టేసింది. గేమ్ ఛేంజర్ మరీ అంత చెడ్డ సినిమా అయితే కాదు. విపరీతమైన ట్రోలింగ్, వీక్ కంటెంట్, వీక్ మేకింగ్, నెరేషన్‌తో ఈ మూవీ జనరల్ ఆడియెన్స్‌కి అంతగా కనెక్ట్ కాలేదు. దానికి తోడు యాంటీ ఫ్యాన్స్ రచ్చ ఉండనే ఉంది. అయితే రామ్ చరణ్, అంజలి పాత్రలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పన్న, పార్వతీ పాత్రల్ని అందరూ ఇష్టపడ్డారు. ఇదే విషయాన్ని అంజలి కూడా చెప్పింది. తమ వరకు వంద శాతం న్యాయం చేశామని అంజలి చెప్పుకొచ్చింది. చూసిన వారంతా కూడా మంచి సినిమా అని మెచ్చుకున్నారని తెలిపింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ వరసగా బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటూ వరస సినిమాలతో దూసుకెళు_తుంది. అంతే కాకుండా కుర్రకారు ఫేవరెట్ హీరోయిన్‌గా మంచి ఫేమ్ తెచ్చుకుంది. నటి మీనాక్షి అప్ స్టార్స్ అనే హిందీ సినిమాతో నటిగా సిల్వర్ స్క్రీన్‌కు పరిచయమైంది.హిందీ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో ఈ బ్యూటీ తన నటనతో, గ్లామర్‌తో మంచి మార్కులు కొట్టేసింది. దీంతో వరసగా ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. దీని తర్వాత వరసగా ఈ అందాల ముద్దుగుమ్మ ఖిలాడీ, హిట్2 , గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, మట్కా, మెకానిక్ రాఖీ వంటి సినిమాల్లో నటించి, బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంది. ముఖ్యంగా ఈ చిన్నది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీలో వెంకటేష్ గర్ల్ ఫ్రెండ్‌గా నటించి, తన నటనతో విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకుంది. దీంతో వరసగా హిట్స్ అందుకుంటూ టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అయిపోయింది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది ఎప్పటికప్పుడు తన వరస ఫొటో షూట్‌తో కుర్రకారును మాయ చేస్తుంటుంది.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 30 2025


ధనుష్-నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ డ్రామా 'కుబేర' సెకండ్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' పేరుతో ఉన్న ఈ వీడియో, ప్రేక్షకులను కుబేర డార్క్ అండ్ హిప్నోటిక్ వరల్డ్ లోకి తీసుకెలుతోంది. సినిమాలోని కీలక పాత్రలను, వారు క్రియేట్ చేయబోయే తుఫానును అద్భుతంగా ప్రజెంట్ చేసింది.

ముగ్గురు నేషనల్ అవార్డ్ విన్నర్స్ ధనుష్, విజనరీ డైరెక్టర్ శేఖర్ కమ్ముల, రాక్ స్టార్ శ్రీ ప్రసాద్ కలిసి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. ఈ సినిమా లార్జర్ దెన్ లైఫ్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుందని 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' ప్రామిస్ చేస్తోంది.

ఈ ఎక్సయిటింగ్ టీజర్‌లో డీఎస్‌పీ మ్యూజిక్ హైలైట్ గా నిలిచింది. "నాది నాది నాది నాదే ఈ లోకమంతా" అనే హిప్నాటిక్ కోరస్ అదిరిపోయింది. నంద కిషోర్ రచించిన ఈ పాటను ధనుష్, హేమచంద్ర వేదాల కలిసి తన డైనమిక్ వోకల్స్ తో అదరగొట్టారు. ఎస్.పి. అభిషేక్, శెణ్బగరాజ్, సాయి శరణ్, శ్రీధర్ రమేష్, భరత్ కె రాజేశ్ తమ ఎనర్జిటిక్ వోకల్స్ తో హార్మోనీలను

# కుబేర నుంచి 'ట్రాన్స్ ఆఫ్ కుబేర'

యాడ్ చేశారు. ఈ పాట కుబేర వరల్డ్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. నాగార్జున ఫవర్ ఫుల్ అండ్ ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టారు. ఆయన పాత్ర బలమైనది, భావోద్వేగంతో కూడినది, విలువలతో నడుచుకునే వ్యక్తిలా కనిపించినా అంతర్గతంగా ఎన్నో ప్రశ్నలతో ఉన్నట్టుగా ఉంది. ఆయన పాత్రను మంచో చెడో అనలేని విధంగా రూపొందించటం సినిమా పట్ల ఎక్సయిట్మెంట్ మరింతగా పెంచుతుంది.

ఈ టీజర్‌లో రష్మిక మందన్న, జిమ్ సర్భ్ ల పాత్రలు కూడా ఆకట్టుకున్నాయి. ప్రతి పాత్ర మిస్టీరియస్, డేంజరస్ గేమ్ లో భాగమైనట్లుగా కనిపిస్తోంది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం మే 30 2025













నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



అంషికా రంగనాథ్